భర్తను
అనుమానించిన
ఆ భార్య
గ్రహించిన నిజం

# తెర తొలగినవేళ

జి. రఘుపతి రావు
కథ

విష్ణు, బ్యాంకులో పనిచేస్తున్నాడు. అతను ఆరడుగుల అందగాడు. పచ్చని మేనిఛాయ. నిండైన విగ్రహం. అతడు రక్తితోపాటు మంచి భక్తి భావాలు కూడా కలిగినవాడు. ఆ రోజు మామూలుగా ఆఫీసులో పనిచేస్తున్న విష్ణుకు, "ఐదెప్పుడౌతుందా, ఎప్పుడు ఇల్లు చేరుదామా" అని వుంది. ఆ ఆత్రం ఎందుకంటే రమ రోజు పొడవునా స్ఫురణకు వస్తోంది.


రమ అతని కొత్త పెళ్ళాం! 5'–5" వుంటుంది. 36–24–36 అంటారే ఆ రకమయిన శరీర సౌష్ఠవంగల వయ్యారి. తెల్లని మేనిఛాయ. పొడవాటి వాలుజడ. తీరయిన కనుముక్కు తీరుతో గుండ్రని ముఖంతో చాలా అందంగా వుంటుంది.

వారిరువురూ అన్యోన్య దాంపత్యం గడుపుతున్నారు. బహుశ పెళ్ళయిన కొత్తలో ప్రతీ జంట ఒకరంటే ఒకరు ఎలా ఎక్కువ మక్కువతో వుంటారో, సరిగ్గా విష్ణు — రమలు కూడ ఒకరంటే ఒకరు పడి ఛస్తారు.

* * *

గోడ గడియారం 5 గంటలు కొట్టింది. సరిగ్గా పావుగంట తరువాత విష్ణు బయలుదేరిన స్కూటరు తమ యింటి ముందు ఆగింది. తలుపు బయట వున్న 'బజ్జర్' నొక్కాడు విష్ణు. రమ సుతారంగా వచ్చి తలుపు తోసింది. వచ్చింది విష్ణుగా తెలుసుకొని వయ్యారంగా ముందువున్న వాల్జడను వెనక్కు వేసుకొని లోపలికి దారితీసింది.

విష్ణు వెనక నుంచి అమాంతంగా



కౌగిలిలో రమను బంధించాడు.

"అయ్యో! తలుపు కూడా వేసి లేదండీ! ఎవరయినా చూస్తారు!" అంది.

"అంటే తలుపు వెయ్యమనేగా?" అంటూ తలుపు గడియవేశాడు.

రమను 'డబుల్ కాట్' మీదికి లాగాడు. ఆమె చేతి వేళ్ళలో తన వేళ్ళు బిగించి గట్టిగా వొత్తి వదిలాడు. ఆమెబాహువుల్లో

తన బాహువులు బంధించి ఆమె ముఖాన్ని తన వైపుకు లాక్కున్నాడు. ఆమె 'అవలే' గులాబి రంగు పెదాలకు వేసుకున్న లిప్‌స్టిక్‌ను, తన అధరాలతో తుడిచి వేశాడు. ఆమె అభ్యంతరం చెప్పలేదు. ఆమె రెండు పెదాలలోనించి నాలుకను చొప్పించి చిగుళ్ళ మెత్తదనాన్ని పరీశించాడు. ఆమె పై పెదవిని సుతారంగా తన ముని పళ్ళతో నొక్కి వదిలాడు!

తలుపు బయట కాలింగ్‌బెల్ మ్రోగించారెవరో! రమ మెల్లగా అతని బాహుబంధాలను వదిలించుకొని అద్దంలో ముఖం చూసుకొని చెరిగిన కురులు సరిచేసుకొని వెళ్ళి తలుపుతీసింది. ఆ వచ్చినది పనిమనిషి!

* * *

అది వినడమంటే విష్ణుకు ప్రాణం! వడివడిగా వెళ్ళి భర్తను లేపింది. బద్ధకంగా లేచి ఆవులిస్తూ, నిద్రమొహంతో "ఏంటీ, లేపావు అప్పుడే!" అన్నాడు చిరాగ్గా.

"టీ.వీ.లో మీ కిష్టమయిన మ్యూజిక్" అంది. అతను లేచేలోగానే 'ఎంబ్లెం' ప్రసారం పూర్తయింది.

"ఛీ! నిద్రపాడు చేశావ్" అన్నాడు.

ఈ మధ్య చీటికి మాటికి చిరాకుపడుతున్నాడు విష్ణు. అదే విషయం అడిగింది రమ మొహాన్నే!

పెళ్ళయి మూడేళ్ళు దాటిందేమో ఒకరంటే ఒకరికి వున్న కొత్త మోజు తగ్గింది! కాని విష్ణు తన కొంగునే వుండాలనేది రమ మనస్తత్వం!

* * *

మూడు వసంతాలు గడిచాయి...

తెల తెలవారుతోంది. పక్షులు కిలకిలా రావాలను వినిపిస్తున్నాయి. ఎక్కడో కోడి మూడోమారు కూసింది! కళ్ళాపి చల్లి బయట ముగ్గులు పెట్టింది రమ స్వయంగా.

ఆమె భర్త పని చేస్తున్నది ఒక చిన్న నగరంలో. కాని, గ్రామ సీమల నుంచి వచ్చిన రమ కొన్ని పనులు స్వయంగా చేసుకుంటుంది. లోనికి వచ్చి 'టయిం' చూసింది. 7 గంటలు కావస్తోంది. టీ.వీ. ఆన్ చేసింది. దూరదర్శన్ కార్యక్రమాలు మొదలవుతున్నాయి. 'ఎంబ్లెమ్' ప్రసారమవుతోంది బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌తో. అది పండిట్ రవిశంకర్ కంపోజ్ చేశారు.

సాయంకాలం నీరెండలో ప్రకృతి పసందుగా వుంది.

"ఈ రోజు చిరంజీవి కొత్త సినిమా రిలీజయింది. ఫస్ట్‌షోకు వెళదాం. టిక్కెట్లు తెస్తాను. ఆరింటికల్లా ముస్తాబై రడీగా వుండు!" పురమాయించి వెళ్ళాడు, ఆఫీసు కెళ్ళేప్పుడు.

ఇప్పుడు ఆరున్నర దాటింది. వంట పనులు పెందలాడే పూర్తి చేసుకుంది. తీరిగ్గా ముస్తాబై పతిదేవుని కోసం ఎదురు చూస్తోంది రమ!

ఎన్నో స్కూటర్లు తమ యింటి ముందుగా వెళుతున్నాయి. ఏ స్కూటరు శబ్దమైనా విష్ణు వస్తున్నాడేమో అని ఎదురు చూడటం, తీరా దగ్గరికి వచ్చాక విష్ణుకాదని

తెలిసి నిరాశ పడటం! ఈ విధంగా ఆమె సహనం నశించి పోయింది!

చేసుకున్న అలంకరణ తీసేద్దామనుకునేంతలో పరిచిత స్కూటర్ శబ్దం, హారన్ వినిపించింది. విష్ణు వచ్చాడు. బయట గేటు వద్దనుంచి హారన్ మ్రోగిస్తున్నాడు. విసురుగా వెళ్ళి గేటు తెరచి, అంతే విసురుగా ఇంట్లోకి వెళ్లింది రమ.

"రాణీగారు కోపంతో వున్నట్లున్నారు. బ్రతిమలాడాలేమో?!" అనుకుంటూ ఆమె చుబుకం పట్టుకున్నాడు విష్ణు. అతని చేయిని ఆమె త్రోసిపారేసింది!

"నేనంటే మీకు వెనకటి అభిమానం లేదు!" అంది.

"ఇలా సినిమాకు తీసుకువెళ్తానని వాగ్దానం చేసి ఏడిపించడం. ఇది పదోసారి" అంది.

"నన్నర్థం చేసుకో రమా! ఆఫీసులో ఇన్స్పెక్షన్ జరుగుతూండడంవల్ల లేటయింది. సెకండ్‌షోకి వెళ్దాం!" అన్నాడు.

"సినిమా చూడకపోతే ఏం. చావనులెండి!" "సినిమా కంటే అసలు నా మీద మీకెంత ప్రేమ వుందో అర్థమవుతోంది" అన్నది నిష్ఠూరంగా!

"సాక్షాత్తు శ్రీ కృష్ణునికే తప్పలేదు. అలనాడు సత్యాదేవి నిష్ఠూరాలు. మానవ మాత్రుణ్ణి, నేనెంత?" అనుకుంటూ ఆమెను ప్రసన్నం చేసుకోటానికి చేయవలసిన ప్రతీ ప్రయత్నమూ చేశాడు విష్ణు.

* * *

గేటు బయట, 'విష్ణు, ఎం.ఏ.' అని బోర్డు వుంది. అక్షరాలు కూడబలుక్కుంటూ ఇల్లు అదేనని నిర్ధారణ చేసుకుంది ఆ అమ్మాయి. నెమ్మదిగా గేటు తలుపులు తెరచి లోనికి వచ్చింది. గేటు నుంచి ప్రధాన ద్వారం వరకు కాలిదారి బండపరుపు వేసుంది. దానికిరువైపులా చక్కని పూలమొక్కలు వేసున్నాయి. ముఖ్య ద్వారం దగ్గర అటు రెండు, ఇటు రెండు

## వంటింటి చిట్కా

*పెరుగు తోడు కాకపోతే... కంగారు పడవద్దు! మళ్లీ ఇంకోసారి మజ్జిగతో తోడుపెట్టి వేడినీటి వళ్లెంలో ఆ గిన్నెను ఉంచండి! అరగంటలో మీకు పెరుగు రెడీ అయిపోతుంది! నిజంగా నిజం!!*



— జూపిటర్

పూల కుండీలు వున్నాయి. మనీప్లాంటు గోడపైకి ఎగ్రబాకి వుంది. కాలింగ్‌బెల్ మ్రోగించింది ఆ అమ్మాయి. తలుపు తెరుచుకొని బయటికి వస్తూ, 'ఎవరూ?' అంది రమ.

ఎదురుగ్గా ఒక యిరవయ్యేళ్ళ అందమైన అపరిచిత యువతి!

"బ్యాంకులో పనిచేసే విష్ణుగారి యిల్లు ఇదేనాండీ?" అంది.

"అవును. ఇంతకీ మీరెవరు? ఆయనతో మీకేం పని?" అడిగింది రమ.

"నేను ఆయనతో మాట్లాడాలి!" అంది ఆ అమ్మాయి.

రమ పరిశీలనాత్మకంగా ఆ అమ్మాయిని క్రాస్ ఎగ్జామిన్ చేస్తోంది. ఆ అమ్మాయి తనెందుకు వచ్చిందీ చెప్పలేదు.

"విష్ణుగారు వచ్చిన తరువాత మరల వస్తా"నని చెప్పి వెళ్ళిపోయింది.

రమ మనసు తత్తర పడింది.

"ఈ అమ్మాయి ఎవరు? ఆయనతో ఈమెకేం పని? ఆయనతోనే పర్సనల్‌గా మాట్లాడాలా? నాకు చెప్పలేని రహస్యమేం వుంటుంది ఆయనతో?" — వగయిరా ప్రశ్నలకు రమకు సమాధానం దొరకలేదు.

* * *

సాయంత్రం ఇంటికి వచ్చిన విష్ణుని నిలదీసింది రమ.

"ఎవరా అమ్మాయి?"

"ఎవరంటే నేను చూడకుండా ఎలా చెప్పగల్ను రమా?"

"ఆమె గురుతులు, పోలికలు చెప్పాగా? ఎవరో చెప్పండి!"

"బాంకుకు ఎందరో ఆడవాళ్ళు వస్తుంటారు, పోతుంటారు. నాకు బాంకు బయట, ఇంటి బయట ఏ స్త్రీతోనూ పరిచయం లేదు. ఒక వేళ ఎవరైనా, 'కష్టమరే'మో!" అన్నాడు విష్ణు.

ఇంతలో ఎవరో తలుపు తట్టారు.

రమ తలుపుతీసి, ఎదురుగా నించుని వున్న అమ్మాయిని చూసి, మండిపడి, "ఈమే ఆ అమ్మాయి! ఇప్పుడు చెప్పండి. ఆమె ఎవరు? ఆమెతో ఏమిటి మీకు సంబంధం?" ఎగిరిపడింది రమ.

విష్ణుకు ఆ అమ్మాయి ఎవరో బోధపడలేదు.

"ఎవరండీ మీరు? నాతో మీకేం పని?" ప్రశ్నించాడు విష్ణు.

"మా యిల్లు ఈ వీధి చివరేనండీ! మీరు నాకు తెలుసు. మీరు ఫలానా బాంకులోనే కదా పని చేస్తారు? నాకు కొన్ని వివరాలు కావాలండీ!" అంది ఆ అమ్మాయి.

"చూశావా, ఇప్పుడు చెప్పు! ఆ అమ్మాయిని వేవెరుగుదువా?" రెట్టించాడు రమని.

ఆ అమ్మాయి అడిగిన డిపాజిట్ కాతాల వివరాలు, వడ్డీ రేట్లు చెప్పి ఆమెను ఇంటికి పంపించాడు.

"రమా! బ్యాంకుకు ఆడవాళ్ళు వస్తుంటారు. ఈమె నన్ను బాంకులో చూసి వుంటుంది. మన యిల్లు ఈ వీధిలోనే వుండటం మూలాన్న తనకు కావలసిన వివరాల కోసం మన యింటికి వచ్చింది.

ఇప్పుడైనా ఒప్పుకుంటావా? నన్నపార్థం చేసుకొన్నావని!?!'' శాంతంగా అన్నాడు రమతో.

* * *

రమ భర్త విషయంలో ఇన్వెస్టిగేటింగ్ టైప్‌లో పరిశీలించడం అలవాటు చేసుకుంది. విష్ణు ఇంకా బ్యాంకుకు వెళ్ళలేదు. తన నిత్యకృత్యాలను ముగించుకుందుకు బాత్ రూంకు వెళ్ళాడు. రమ తనకేమైనా డబ్బు కావలిస్తే చిన్న చితక ఖర్చులకు భర్తనడగదు.

సింపుల్‌గా అతని పర్సు తీసి తనకు అవసరమైన డబ్బు తీసుకుంటుంది. అవసరమనుకుంటే ఆ విషయం అతనికి తర్వాత చెపుతుంది. ఆ రోజు తను 'అలంకరణ' సామాగ్రి కొనుక్కోవాలి! విష్ణు, బ్యాంకుకు వెళ్ళిన తరువాత బజారుకెళ్ళి షాపింగ్ చెయ్యాలనుకొంది. తనకు కావలసిన క్యాష్ తీసుకోడానికి అతని ప్యాంటు జేబులో చెయ్యి పెట్టింది. ఏదో చల్లగా, మెత్తగా తగిలింది. గుబాళించి సువాసన ముక్కుపుటాలకు తగిలింది.

బయటకు తీసి తీరా చూస్తే ఒక మూరెడు వాడిపోయిన మల్లెపూల దండ కనిపించింది!

ఆమె నివ్వెరపోయింది. మల్లెపూల దండ ఎప్పుడో నిన్న సాయంత్రం తనకోసం కొని వుంటే అప్పుడే తనకివ్వాలి! ఇవ్వకుండా జేబులో పెట్టుకొని వుండే అవసరం లేదు! పైగా ప్యాక్ చేసి లేదు.


"అంటే ఎవరో వాడినదన్న మాట!" ఆమె భృకుటి ముడిపడింది.

"ఏమయినా సరే! ఈరోజు తేల్చుకోవాల్సిందే'' అనుకుంది ఆమె! ఆమె ఈ విషయం భర్తతో కదపలేదు.

* * *

సాయంత్రం తొందరగానే ఇంటికి వచ్చాడు విష్ణు!

రమ ముభావంగా వుంది!!



''కదిపితే కసురుకుంటుందేమో!'' అనుకున్నాడు.

అయినా చూద్దాం అని, ''రమా! ఈ సాయంకాలం 'ఆంజనేయస్వామి' వారి గుళ్ళో ఏవో పూజలు జరుగుతున్నాయట. పూజారిగారు కనిపించి నాకు చెప్పారు. నేను కూడా 'సరే' అన్నాను'' అన్నాడు.

''గుడికి కదా వెళ్దామంటున్నారు, సరే! సినిమా గినిమా అని అంటే వాయించి వుండేదాన్ని'' అనుకుంది.

ప్రకాశాంగా 'సరే' అంది.

రిక్షాలో ఇద్దరూ వెడుతున్నారు గుడికి.

అతనికి తన శరీరం తగలకుండా ఒదిగి కూర్చుంది రమ.

దేవళం రాగానే రిక్షా కిరాయి ఇచ్చేసి రిక్షా దిగాడు విష్ణు.

అవతలి వేపుగా దిగింది రమ.

పూజారి వీరిని చూసి చిరునగవుతో ఆహ్వానించాడు. వీరిరువురి పేరున అష్టోత్తర శతనామ పూజ చేశాడు. హారతి యిచ్చి, కళ్ళు కద్దుకున్న తరువాత కొబ్బరితోపాటు ''మారెడు పొడుగు చేమంతి పూల దండ'' యిచ్చాడు. కొబ్బరి చిప్ప భార్య చేతికిచ్చి పూల మాలను అప్రయత్నంగా ప్యాంటు జేబులో తరుముకున్నాడు.

''తనకివ్వకుండా మాలను జేబులో పెట్టుకుంటాడిదేవిటీ?!?'' ఈ మనిషి! ఆశ్చర్యంగా అనుకుంది ఆమె.

''అన్నట్లు రమా! ఈ మాలను అలవాటుగా ప్యాంటు జేబులో పెట్టుకున్నాను. ఉండు! నీ శిగ నలంకరిస్తాను!'' అన్నాడు చిరునవ్వుతో విష్ణు.

''పువ్వులు జేబులో పెట్టుకోవడమేమిటి?'' మనసులో వున్నది వెళ్ళగక్కింది రమ.

''అది మాలకాని, లేక చిన్న పువ్వుకాని దైవసన్నిధిలో లభించినది జేబులో ఉంచుకుంటే 'భగవద్రక్ష'గా వుంటుందని నా విశ్వాసం!'' అన్నాడు విష్ణు.

''సరిగ్గా నిన్నకూడా పూజారిగారు మల్లె పూలు యిచ్చారు. ఆ దండ కూడా జేబులోనే పెట్టుకున్నాను'' అని నిన్నటి ఉదంతం చెప్పాడు.

చేమంతి పూమాల రమ సిగలో వుంచాడు. రమ అనుమానపు పొరలు మెల్లగా తొలగుతున్నాయి. ఆ సమయాన ఆరడుగుల అందగాడుగా తన ముందు భర్త కనిపించాడు. కొంచెం సేపటిక్రితం వరకూ అతనంటే 'ప్రేమ' వున్నా 'ఆకర్షణ' తగ్గించేమోననుకొంది. కాని కొత్త కోణంలో చూసి, ''ఈయనలోని ఆకర్షణ జీవితాంతం తరిగేది కాదు!'' అనుకుంది, స్వగతంగా, గర్వంగా!

''అసలు ఇంత దైవభక్తి కలవాడు భార్యకన్యాయం చేస్తాడా? నా అనుమానమేగాని!'' అనుకుంది.

'ఆంజనేయస్వామికి' మనసారా నమస్కరించింది, సాష్టాంగపడింది.

''ఇంటికి పదండి చెబుతాను, మీ ఆధారాలకు పని'' అంది గుసగుసగా!

''ఏమిటీ అంటున్నావు?'' అమాయకంగా అడిగాడు విష్ణు.

''ఏం లేదు! ఇంటికి వెళదాం పదండి, ప్రొద్దు పోతోంది! అన్నాను'' అన్నది.

★ ★ ★

ఆ వెన్నెల రాత్రి చీకటి తెరలు తొలిగాయి. ఆమె సిగలోని విరులు కురులలో పురివిప్పి ఆడాయి. సువాసనలు వెదజల్లాయి. ఆమె 'స్వర్గ ద్వారాల' తలుపులు తెరిచాడు విష్ణు. తన దేహంతో ఆమె ఆపాదమస్తకమూ అల్లుకుపోయాడు! క్రొత్త 'రుచుల' కోసం ఆమె సర్వస్వం అన్వేషిస్తూ!

*

